సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

అదనపు కలెక్టర్ అంకిత్

గుండారంలో సర్వే తీరును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

సారంగాపూర్/ఎడపల్లి/నవీపేట, నవంబర్ 1: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న కులగణన సర్వే కోసం మండలంలోని గుండారం కుటుంబాలను గుర్తించే ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ గుండారం గ్రామాన్ని సందర్శించి కుటుంబాలను గుర్తించే ప్రక్రియను పర్యవేక్షించారు. ఒక్కో ఎన్యుమరేటర్ 175 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపా రు. ప్రొఫార్మాలో పొందుపర్చిన అంశాల వివరాల్లో తప్పులు దొర్లకుండా పక్కాగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయి అధికారులు సర్వే ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఆయనవెంట తహసీల్దార్ అనిరుధ్, ఎంపీవో ఎక్బాల్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి ఉన్నారు. కేశాపూర్‌లో చేపట్టిన కార్యక్రమాన్ని నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్రకుమార్ పరిశీలించారు.

ఎడపల్లి మండల కేంద్రంతోపాటు జాన్కంపేట్ గ్రామంలో కుటుంబ సర్వేను అదనపు కలెక్టర్ అంకిత్ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో శంకర్, ఎంపీవో మన్మోహన్ శర్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నాగరాజు గౌడ్, ప్రేమ్ దాస్, సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి, నాయకుడు బంజ కామప్ప పాల్గొన్నారు. ఈనెల 6 నుంచి చేపట్టనున్న కుల గణన సర్వేను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. నవీపేట మండలంలోని అబ్బాపూర్(ఎం)లో సర్వే చేపట్టన్ను ఇండ్లను ఆయన తనిఖీ చేసి మండల స్థాయి అధికారులకు పలు సూచనాలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో నాగనాథ్, ఎంపీవో రామకృష్ణ తదితరులు ఉన్నారు.

చందూర్‌లో సర్వే పరిశీలన..

చందూర్, నవంబర్ 1: సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శుక్రవారం చందూర్ మండల కేంద్రంలో ఆయన సందర్శించారు. సమగ్ర సర్వేపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికీ సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల వివరాల సేకరణ కోసం ఈనెల 6వ తేదీ నుంచి సమగ్ర సర్వేను చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే పకడ్బందీగా ఉండాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శాంత, ఎంపీడీవో నీలావతి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి మండలంలో ..

మోర్తాడ్, అక్టోబర్ 1: కమ్మర్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన కుల గణన సర్వేను అధికారులు పరిశీలించారు. మండలంలోని చౌట్‌పల్లి, నర్సాపూర్, ఉప్లూర్, కోనాసముందర్, అమీర్‌నగర్ గ్రామాల్లో కుల సర్వేను పరిశీలించారు. ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రాజశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులు దొర్లకుండా చూడాలి

రెంజల్, నవంబర్ 1: కుటుంబ సర్వేను తప్పులు దొర్లకుండా చేపట్టాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వాజేద్‌హుస్సేన్ సూచించారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో వెంకటేశ్‌జాదవ్, తహసీల్దార్ శ్రావణ్, మండల పర్యవేక్షకుడు శ్రీనివాస్ గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు

ఆర్మూర్‌టౌన్, నవంబర్1: ఆర్మూర్ పట్టణంలోని 36వ వార్డులో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేశారు. సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఆయన వంఎట కౌన్సిలర్ రమేశ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పండుగ పూట.. జోరుగా పేకాట

- జిల్లావ్యాప్తంగా విస్తృతంగా పోలీసులు దాడులు
- 116 కేసులు, పోలీసుల అదుపులో 597 మంది..
- రూ.11,47,240 నగదు సీజ్ : ఇన్‌చార్జి సీపీ

ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ

వినాయక్‌నగర్, నవంబర్ 1: దీపావళి పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పేకాట జోరుగా సాగింది. ప్రతి ఏడాది మాదిరిగానే జూదరులు ఈ సంవత్సరం కూడా పోలీసుల కండ్లుకప్పి తాము ఏర్పాటు చేసుకున్న రహస్య స్థావరాలతోపాటు పలు హోటళ్లు, వ్యాపార సంస్థల్లో పండుగకు మూడు రోజుల ముందు నుంచి పేకాట అడ్డాలను ప్రారంభించారు. సెప్టెంబర్ 31 నుంచి నవంబర్ ఒకటో తేదీ వరకు జిల్లాలోని పలు పేకాట అడ్డాలపై పోలీసులు దాడి చేసినట్లు ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలోకి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలో సంబంధిత ఏసీపీల పర్యవేక్షణలో సీఐల ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బందితోపాటు ప్రత్యేక బృందాలు, కంట్రోల్ రూం ఏర్పాటు చేసి పేకాట స్థావరాలపై దాడులుచేశారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలో మొత్తం 53 కేసులు నమోదు చేసి 267 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.5,03,570 నగదు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో 26 కేసులు నమోదు చేసి 138 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.2,85,5700 నగదు, బోధన్ డివిజన్ పరిధిలో 37 కేసుల్లో 192 మంది జూదరులను అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.3,58,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలోని మూడు డివిజన్లలో కలిపి మొత్తం 116పేకాట కేసులు నమోదు చేసి 579మంది జూదరులను అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.11,47,240 నగదును సీజ్ చేసినట్లు ఇన్‌చార్జి సీపీ సింధూశర్మ వెల్లడించారు.

విద్యారంగానికి పెద్దపీట

మాట్లాడుతున్న ఎన్ఎస్‌యూఐ నేతలు

డిచ్‌పల్లి, నవంబర్ 1: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నదని ఎన్ఎస్‌యుఐ తెలంగాణ వర్సిటీ అధ్యక్షుడు బానోత్ సాగర్‌నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం వర్సిటీలోని గ్రంథాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. యూనివర్సిటీకి నూతనంగా ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని స్పష్టం చేశారు. ఇటీవల ఈ విషయమై రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సీఎంను కలిసి విన్నవించారని తెలిపారు. రాష్ట్రంలోని తొమ్మిది యూనివర్సిటీలకు వైస్ చాన్స్‌లర్లను నియమించడంతోపాటు సంక్షే మ వసతి గృహాల్లో మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం హర్షణీయమన్నారు. సమావేశంలో టీయూ ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షు డు హరీశ్, ప్రధాన కార్యదర్శి నవీన్‌తోపాటు పవన్, కృష్ణ, గోపాల్, దేవేందర్, అశోక్ పాల్గొన్నారు.

డైట్ చార్జీల పెంపుపై హర్షం..

ఖలీల్‌వాడి, నవంబర్ 1: వసతి గృహ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడంపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశానికి వారు శుక్రవారం కృతజ్ఞతలు తెలిపారు. రూరల్ మండలంలోని కంజర బీసీ బాలుర గురుకుల పాఠశాలలో కేక్ కట్‌చేశారు.

భక్తిశ్రద్ధలతో దీపావళి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 1: చెడుపై మంచికి సంకేతంగా జరుపుకునే వెలుగుల పండుగ దీపావళిని జిల్లా ప్రజలు గురువారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుపుకొన్నారు. తిథి, వారం, నక్షత్రం యాదృచ్ఛికంగా గురువారం రావడంతో ఉదయం మంగళహారతులు, నరక చతుర్దశి పూజలు, మధ్యాహ్నం రైస్‌మిల్లులు, ఫ్యాక్టరీల్లో గాది పూజలు, మధ్యాహ్నం 2గంటల నుంచి అర్ధరాత్రి వరకు గృహాలు, వ్యాపార సముదాయా ల్లో ధనలక్ష్మీపూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని పెద్ద బజార్, రాష్ట్రపతి రోడ్, హైదరాబాద్‌రోడ్, వినాయక్‌నగర్, కంఠేశ్వర్ తదితర ప్రాంతాలన్నీ విద్యుత్ దీపాలతో వెలుగులు చిమ్మాయి. సంప్రదాయ దుస్తువులు ధరించి లక్ష్మీపూజలు, కొత్తఖాతాపుస్తకాల పూజలు చేసి మి ఠాయిలు అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పూజల అనంతరం పటాకుల మోతలతో నగరం దద్దరిల్లింది. ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ సేవలు స్ఫూర్తిదాయకమని, జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నదని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. నిజామాబాద్‌లోని ఇం దూరు సేవా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో ఆయనతోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు పాల్గొని సంస్థ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు చిట్టిమిల హరిప్రసాద్, సంస్థ వ్యవస్థాపకులు మద్దుకూరి సాయిబాబు, దారం గంగాధర్, సిర్పలింగం, రాకేశ్‌శర్మ, భక్తవత్సలం నాయుడు, గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏకు అవార్డుల పంట

అవార్డు అందుకుంటున్న ఐఎంఏ బాధ్యులు

ఖలీల్‌వాడి, నవంబర్ 1: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిజామాబాద్ శాఖకు అవార్డుల పంట పడింది. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దిలీప్ భానుశాలి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళీప్రసాద్ అవార్డులను అందజేశారు. అధునాతన వైద్యంపై శిక్షణ ఇస్తున్నందుకు గాను ఐఎంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొట్టూర్ శ్రీశైలం, ఉత్తమ అధ్యక్ష విశిష్ట పురస్కారాన్ని డాక్టర్ నీలిరాంచందర్, మత్తు పదార్థాలు, మానసిక ఆరోగ్యంపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించినందుకు డాక్టర్ విశాల్ ఆకులకు రాష్ట్ర స్థాయిలో అవార్డులు లభించాయని ఐఎంఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ దామోదర్ రావు, డాక్టర్ శ్రీశైలం తెలిపారు.

బాజిరెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌తో బీఆర్ఎస్ నాయకులు

డిచ్‌పల్లి, నవంబర్ 1: ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను బీఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి దీపావళి పండుగ శుభాకాక్షలు తెలిపారు. నాయకులు శక్కరికొండ కృష్ణ, దాసరి లక్ష్మీనర్సయ్య, నీరజ్ పద్మారావు, నల్లవెల్లి సాయిలు, బద్దం నర్సయ్య, సుధానాయక్, గణేశ్ పాల్గొన్నారు.

ఏదైనా ఒకే డ్యూటీ వేయండి..

- రెండు బాధ్యతలను నిర్వర్తించలేం..
- వైద్యాధికారులకు ఆశ కార్యకర్తల వినతి

మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలు

ఆర్మూర్‌టౌన్, నవంబర్ 1: పట్టణంతోపాటు పీహెచ్‌సీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న తమకు ఏదైనా ఒకే డ్యూటీ వేయాలని ఆశ కార్యకర్తలు కోరారు. నవంబర్ ఒకటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి,కుల సర్వే చేపట్టిందని, అందులో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాలని ఆదేశించిందని తెలిపారు. గ్రామాల్లో తిరుగుతూ మహిళలను దవాఖానలకు తరలించడం, ప్రజలకు వ్యాధులు రాకుండా జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న తమకు సమగ్ర సర్వేతోపాటు వైద్య సేవల విధులు రెండూ ఒకేసారి చేయలేమని పేర్కొన్నారు. ఈ మేరకు వారు శుక్రవారం ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజును కలిసి విన్నవించారు. అనంతరం అర్బన్ హెల్త్ సెంటర్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్‌ను కలిసి విన్నవించగా.. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కచ్చితంగా రెండు డ్యూటీలు చేయాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు.దీంతో ఆశ వర్కర్లు జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్లగా.. ఆయన లేకపోవడంతో డిప్యూటీ కలెక్టర్‌ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు.

దీపావళి పండుగను పురస్కరించుకొని గురువారం మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తన ఇంటి వద్ద కుటుంబసభ్యులతో కలిసి పటాకులు కాల్చి ఆనందంగా గడిపారు. ఇంటికి వచ్చిన గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. – మోర్తాడ్, నవంబర్

15న భీమన్న ఉత్సవాలు

డిచ్‌పల్లి, నవంబర్ 1: పోచంపాడ్ గ్రామంలో ఈనెల 15న నిర్వహించే భీమన్న ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదివాసీ నాయక్‌పోడ్ నాయకుడు గాండ్ల రాంచందర్ కోరారు. మండలంలోని కమలాపూర్ గ్రామంలో శుక్రవారం ఆదివాసీ నాయక్‌పోడ్ కుల సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే దర్బార్‌లో కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ నాయక్‌పోడ్ జిల్లా ఉపాధ్యక్షులు ధాత్రిక అంజయ్య, వాసరి సాయినాథ్, సభ్యులు భూమయ్య, ఎర్రోళ్ల శ్రీను, సాయిలు, పోశన్న తదితరులు పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్‌కు నివాళి

పరేడ్ గ్రౌండ్‌లో మార్చ్ ఫాస్ట్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

వినాయక్‌నగర్/ డిచ్‌పల్లి/ ఇందల్వాయి, నవంబర్ 1: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు పోలీసు కమిషనర్ రాజావెంకటరెడ్డి పోలీసు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు కోటేశ్వరరావు, శంకర్‌నాయక్, ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, ఎస్సీఐ శ్రీశైలం, సూపరింటెండెంట్ శంకర్, ఆర్ఐలు, ఐటీ కోర్, ఏఆర్, స్పెషల్ పార్టీ, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలంలోని రాంపూర్ జడ్పీ హైస్కూల్‌లో ఎన్‌సీసీ వలంటీర్లు రాంపూర్, కొత్తపేట గ్రామాల్లోని మహనీయుల విగ్రహాలను శుభ్రం చేశారు. ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయి ఏకలవ్య పాఠశాల విద్యార్థులు ర్యాలీ తీశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌కుమార్, ఇన్‌చార్జి వైస్ ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినికి అభినందన

విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఆర్మూర్‌టౌన్, నవంబర్1: జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొని ప్రథమ బహుమతి సాధించిన పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ శ్రీహర్షిణిని కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్, అధ్యాపకులు అభినందించారు. డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి యాదగిరి, వలంటీర్ శ్రీహర్షిణి హర్యానలోని ఇందిరా గాంధీ యూనివర్సిటీలో గత నెల 21 నుంచి 27 వరకు నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో తెలంగాణ విశ్వవిద్యాలయం తరపున పాల్గొన్న బృందానికి లీడర్‌గా వ్యవహరించారు. పాటల పోటీల్లో హర్షిణి ప్రథమ బహుమతి సాధించింది. అధ్యాపకులు ప్రోగ్రాం అధికారితోపాటు విద్యార్థినిని అభినందించారు.

జెర కాంటాచాల్జెపియ్యుండ్రి..

- సోషల్ మీడియాలో పోస్ట్ వైరల్

మోర్తాడ్, అక్టోబర్ 1: 'కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు. ఫ్రమ్ భీమ్‌గల్ మండలం బాబాపూర్. వడ్ల కాంటా చాల్జేయమనాల, ఇంకెన్నిరోజులు. ఇలాంటి పోస్టులు పెట్టండి. అవిఇవి పెట్టకుండ్రి గొంత. రైతులను బాధ పెట్టే ఏపార్టీ రాదు. మనపార్టీ అధికారంలోకి వచ్చింది. రైతులకు ఏది కావాలంటే అది మనం ముందర ఉండి చేయించాలి. ఏమన్నా తప్పు మాట్లాడితే క్షమించుండ్రి. అడ్లు తీసుకొచ్చి నెలయితుంది. అది జెర కాంటాచాల్జెపియ్యుండ్రి సరేనా..ఏదైనా ఆరునూరైనా నూరుఆరైనా రైతును బాధపెట్టే ఏప్రభుత్వమూ రాదు'. ఇది స్వయంగా ఒకరైతు కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రూప్‌లో వాయిస్ పోస్టు చేశాడు. అధికార పార్టీకి చెందిన రైతే ఈవిధంగా పోస్టు చేయడంతో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది.

ఆరు గ్యారెంటలను అమలు చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల నాయకులు

భీమ్‌గల్, నవంబర్ 1: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటలను ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభించిన విద్యుత్ చార్జీల విధానంపై డీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార సంఘం చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడతో రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, నాయకులు మోహీద్, శర్మనాయక్, నర్సయ్య, ప్రసాద్, రాము, నీలం రవి, దశగౌడ్, తుక్కాజీ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ఏర్గట్ల, నవంబర్ 1: మండలంలోని తాళ్లరాంపూర్ సొసైటీ కార్యాలయం వద్ద వ్యవసాయధికారులు, పాలకవర్గ సభ్యులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పెద్ద కాపు శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. 'ఏ' గ్రేడ్ ధాన్యానికి రూ.2320, 'బి' గ్రేడ్ ధాన్యానికి రూ.2300 మద్దతు ధర అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఆధార్, పట్టాపాస్ బుక్కు, బ్యాంక్ అకౌంట్ జిరాక్సు కాపీలు తీసుకుని రావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏర్గట్ల సొసైటీ చైర్మన్ బర్మచిన్న నర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్ కొరిపల్లి లింగారెడ్డి, ఎన్‌డీసీసీబీ మేనేజర్ దేవేందర్, సంఘ డైరెక్టర్లు సోమ దేవారెడ్డి, దేశబోయిన సంజీవ్ యాదవ్, బద్దం రవీందర్, ఏఈవో సాయిసచిన్, సొసైటీ కార్యదర్శి రంజీవ్ పాల్గొన్నారు.

మొరం టిప్పర్ల పట్టివేత

కోటగిరి(పోతంగల్), నవంబర్ 1: అక్రమంగా మొరం రవాణా చేస్తున్న టిప్పర్లను పట్టుకున్నట్లు తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా కోటగిరి మీదుగా మొరం తరలిస్తున్న టిప్పర్లను శుక్రవారం పట్టుకొని తహసీల్ కార్యాలయానికి తరలించినట్లు పేర్కొన్నారు.

తపాలా శాఖలో బీమా సదుపాయం

ఖలీల్‌వాడి, నవంబర్ 1: భారత ప్రభుత్వ తపాలా శాఖలో తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా సదుపాయం ఉన్నదని పోస్టల్ సూపరింటెండెంట్ జనార్దన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈనెల 6నుంచి 20వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేసే ప్రైవేట్ స్కూల్ టీచర్లు, లాయర్లు, ఇంజినీర్లు, వైద్యులు, సీఏ, ఎంబీఏ, ఎంసీఏ, డిగ్రీ చేసిన వారందరూ జీవిత బీమా పాలసీ తీసుకోవచ్చని తెలిపారు. లాప్స్ అయిన పాలసీలను పునరుద్ధరిస్తామని తెలిపారు.

మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మావతి

బోధన్, నవంబర్1: పట్టణంలో పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి శరత్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో విగ్నేశ్వర మహిళా సంఘం ఈక్యాంటీన్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, కౌన్సిలర్లు తూము శరత్‌రెడ్డి, పిట్ల సత్యం, శ్రీకాంత్‌గౌడ్, మెప్మా జిల్లా కో–ఆర్డినేటర్ మాధురి లత, పట్టణ కోఆర్డినేటర్ శ్రీనివాస్, సీవోలు, ఆర్పీలు పాల్గొన్నారు.

కొత్త మహిళా సంఘాలు ఏర్పాటుచేయాలి

బోధన్, నవంబర్ 1: మహిళలందరికీ ప్రభుత్వ పథకాలతో లబ్ధి చేకూర్చేందుకు కొత్త సంఘాలను ఏర్పాటుచేయాలని బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి శరత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మహిళా సమాఖ్య మహాజనసభ నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలతో వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతులు కావాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, మెప్మా జిల్లా కో–ఆర్డినేటర్ మాధురి లత, మెప్మా మిషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్త్రీ నిధి మేనేజర్ వరలక్ష్మి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్పీలు, సమాఖ్య వార్డుల అధ్యక్షులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్నట్లు ఉపాధ్యాయులు

మాక్లూర్, నవంబర్ 1: మండలంలోని కల్లెడ జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సబ్‌జూనియర్ గర్ల్స్ హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. కల్లెడి జడ్పీహెచ్ఎస్ క్రీడాకారిణులు స్పందన, శ్రేయ, అఖిల ఎంపికయ్యారని హెచ్ఎం నాగరాజు తెలిపారు. ఎంపికైన వారిని, పీడీ పింజ సురేందర్‌ను ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు. ఎంపికైన క్రీడాకారిణులు ఈనెల 2, 3, 4 తేదీల్లో ఆసిఫాబాద్‌లో నిర్వహించనున్న 38వ తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టు తరపున పాల్గొంటారన్నారు.

12, 13తేదీల్లో బాలోత్సవం

ఖలీల్‌వాడి, నవంబర్ 1: జనవిజ్ఞాన వేదిక మల్లు స్వరాజ్యం ట్రస్ట్ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో 12, 13 తేదీల్లో బాలోత్సవాన్ని మోపాల్‌లోని రెసిడెన్సియల్ స్కూల్‌లో నిర్వహించనున్నట్లు స్టీరింగ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, ప్రధాన కార్యదర్శి నర్రా రామారావు తెలిపారు. వారు బుధవారం ఓ ప్రైవేటు స్కూల్‌లో విలేకరులతో మాట్లాడారు.

సంక్షిప్తంగా..

- **ఎస్సారెస్పీకి తగ్గిన ఇన్‌ఫ్లో**- మోర్తాడ్, నవంబర్1: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి వరద ఉధృతి తగ్గింది. శుక్రవారం ప్రాజెక్ట్‌లోకి 6,830 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్ట